రాజీ మార్గమే రాజ మార్గం

సీనియర్ సివిల్ జడ్జి బి.నిర్మల

విశాలాంధ్ర-టెక్కలి: రాజీ మార్గమే రాజు మార్గమని సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల అన్నారు. మండల కేంద్రంలో స్థానిక కోర్ట్ ఆవరణంలో గురువారం న్యాయవాదులతో మొదటి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వచ్చేనెల 10వ తేదీన జరగబోయే జాతీయ లోక్ అదాలత్ లో ఎక్కువ కేసులు రాజీకి అందరూ సహకరించాలని తెలిపారు.రాజీకి అనుకూలమైన వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేందుకు న్యాయవాదులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల,న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పి. అజయ్ కుమార్, ఇతర న్యాయవాదులు, డివి వివేకానంద, ఏపిపి కె. సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు హుధూద్ ఇళ్ళ పంపిణి చేయాలి

సిపిఐ జిల్లా నాయకులు సుందర్ లాల్

విశాలాంధ్ర-పలాస: పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం సూదికొండ వద్ద నిర్మాణం పూర్తి చేసుకున్న 192 హుదూద్ ఇళ్లను అర్హులైన ఇల్లు లేని నిరుపేదలకు పంపిణీ చేయాలని జిల్లా సిపిఐ నాయకులు చాపర సుందర్ లాల్ కోరారు. గురువారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల క్రితం నిర్మాణాలు ప్రారంభించిన హుదూద్ ఇళ్లు పూర్తయినా అర్హులైన లబ్దిదారుల చేతికి చేరలేదని, 2015లో వచ్చిన హుదూద్ తుపానుకు విశాఖ అతలాకుతలం కాగా జిల్లాలో అంతగా నష్టం జరగకపోయినా అప్పటి రాష్ట్ర టీడీపీ ప్రభుత్వం స్పందించి జిల్లాకు హుదూద్ ఇళ్ళను మంజూరు చేసిందని గుర్తు చేశారు. అందులో భాగంగా పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘం సూదికొండ వద్ద, వజ్రపుకొత్తూరు మండలం బెండి కొండ వద్ద ఒక్కొక్క ఇంటి విలువ రూ.4 లక్షలతో 9,216 కోట్ల రూపాయల నిధులతో ఎన్టీఆర్ ప్రత్యేక పట్టణ గృహ నిర్మాణ పథకం ద్వారా ఇళ్ళను నిర్మించేందుకు 2016 ఆగస్టు 27న అప్పటి రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన, క్రీడలు, యువజన సర్వీసుల శాఖా మంత్రి, ప్రస్తుత రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శంకుస్థాపన చేశారన్నారు. అయితే నిర్మాణ దశకు ముందు హౌసింగ్ అధికారులు అర్హులైన వారి జాబితాను తయారు చేసి వారి నుండి కొంత మొత్తం డిపాజిట్ రూపంలో ప్రభుత్వానికి జమ చేయాలనే నిబంధన ఉండగా ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోలేదన్నారు. అయితే అప్పటి పలాస ఎమ్మెల్యే గౌతు శివాజీ అదేశాల మేరకు ఇటు రెవిన్యూ అటు మున్సిపల్ అధికారులు పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో సర్వే నిర్వహించి తుది నివేదిక అందజేసినా అప్పట్లో హుదూద్ ఇళ్ళ జాబితా విడుదల చేయకపోవడంతో అర్హులైన నిరుపేదలు ఆందోళన వ్యక్తం చేశారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో 2019 సార్వత్రిక ఎన్నికలకు నోటిఫికేషన్ వస్తుందని తెలియడంతో ఆదరా బాదరాగా అప్పటి ఎమ్మెల్యే గౌతు శివాజీ లబ్దిదారుల జాబితా లేకుండానే అట్టహాసంగా హుదూద్ ఇళ్లను ప్రారంభించారని తరువాత జరిగిన ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమి పాలవ్వడం వైసీపీ ప్రభుత్వం ఏర్పడడంతో మళ్లీ హుదూద్ ఇళ్ల పంపిణీ తెరపైకి వచ్చిందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడడంతో అప్పటి మంత్రి డాక్టర్ అప్పలరాజు కూడా హుదూద్ ఇళ్ల పంపిణీ పై దృష్టి పెట్టలేదని సుందర్ లాల్ ఆవేదన వ్యక్తం చేశారు. దీని వలన హుదూద్ ఇళ్లు నిరుపయోగంగా మారి ఎవరు పట్టించుకోకపోవడంతో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారాయని, లబ్దిదారులకు ఇల్లులు కేటాయించకపోవడంతో నిర్వహణ లేక గోడలు బీటలు వారుతున్నాయన్నారు. ఇప్పటికే కిటికీలు, తలుపులు పగిలి నివసించేందుకు వీలులేకుండా ఆధ్వాన్నంగా ఉన్నాయని, లక్షలాది రూపాయల విలువ చేసే సామాగ్రి దొంగల పాలైందన్నారు. ఇళ్ల చుట్టూ పిచ్చిమొక్కలు పెరగడంతో విష సర్పాలకు, మందు బాబులకు నిలయంగా మారిందని, ఎక్కడ చూసినా మందు బాటిళ్లు దర్శనమిస్తున్నాయని అన్నారు. హుదూద్ ఇళ్ల ప్రాంతం పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలన అనేక అసాంఘిక చర్యలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వంలోనైనా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హుదూద్ ఇళ్ల పంపిణీ పై దృష్టి సారించాలని ఆయన కోరారు.

పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-టెక్కలి/కోటబొమ్మాళి: అర్జీదారుల సమస్యలు పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని నిమ్మాడ క్యాంపు కార్యాలయంలో గురువారం నిర్వహించిన గ్రీవెన్స్ లో అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజల నుండి నేరుగా సమస్యలను తెలుసుకొని, వ్యక్తిగతంగా అర్జీలు స్వీకరించారు. అర్జీదారుల నుంచి వచ్చిన ప్రతి అంశాన్ని జాగ్రత్తగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు వెంటనే పంపిస్తూ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటున్నానని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

- మంత్రికి ధన్యవాదాలు తెలిపిన సహాయ న్యాయవాది...

శ్రీకాకుళం జిల్లా జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ కార్యాలయంలో ప్రభుత్వ తరఫున సహాయ న్యాయవాదిగా నియమితులైన గొద్దు భాగ్యలక్ష్మి గురువారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా ధన్యవాదములు తెలిపారు. మంత్రికి కలిసిన వారిలో ఆమెతో పాటు టెక్కలి అసెంబ్లీ ఇంచార్జి, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ అట్టాడ రవిబాబ్జి, టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు జన్ని పరమేశ్వరరావు, కోటబొమ్మాళి మండల అధ్యక్షులు మెట్ట తిరుమలరావు, యువ మోర్చా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు రెడ్డి సూర్య ప్రసాద్ నాయుడు తదితరులు ఉన్నారు.

ఉత్తమ ఎంపీడీవో గా రమేష్ నాయుడు..

విశాలాంధ్ర-మందస: మండల ఇన్చార్జి ఎంపీడీవో గా, వజ్రపుకొత్తూరు రెగ్యులర్ ఎంపీడీవో గా విధులు నిర్వహిస్తున్న ఎన్ రమేష్ నాయుడు కు ఉత్తమ ఎంపీడీవో గా అవార్డు లభించింది. జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా శ్రీకాకుళం లోని జడ్పీ సమావేశ మందిరం లో గురువారం శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, శ్రీకాకుళం జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయ, జడ్పీ సీఈవో ఎల్ ఎన్ వి రాజా చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. గ్రామీణ కుటుంబాల జీవితాలను మెరుగు పరచడంలో ఆయన చేసిన కృషికి గుర్తింపు, అదే విదంగా రెండు మండలాల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేయడంలోను ఎంపీడీఓ గా రమేష్ నాయుడు పనితీరు బాగుండడంతో ప్రభుత్వం ఆయన సేవలను గుర్తిస్తూ ఉత్తమ ఎంపీడీవో అవార్డుకు ఎంపిక చేశారు. ప్రస్తుతం ఈయన పలాస డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ (ఇన్చార్జి) గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈయనకు ఉత్తమ ఎంపీడీవో గా ప్రభుత్వం గుర్తిస్తూ అవార్డు ఇవ్వడం పట్ల మందస మండల పరిషత్ పరిపాలనాధికారి బి. రుషేశ్వర రావు, ఈఓఆర్డి జయప్రకాశ్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్ సిబ్బంది, మరియు సచివాలయ ఉద్యోగులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.

పల్లె నిద్ర లో రెండో రోజు మర్రిగూడ లో ఎమ్మెల్యే ఎంజీఆర్

విశాలాంధ్ర-హిరమండలం: మండలం లోని మర్రి గూడ గిరిజన గ్రామంలో పాతపట్నం నియోజకవర్గఎమ్మెల్యే మామిడి గోవిందరావు బుధవారం రాత్రి ఆరు గంటలు నుంచి గురువారం ఉదయం 10 గంటల వరకు పల్లె నిద్ర కార్యక్రమం అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్థానిక ప్రజలు తో కలిసి నిర్వహించారు. గ్రామ ప్రజలతో ముచ్చటిస్తూ గ్రామ సమస్యలను తెలుసుకోవడం జరిగింది. వీధులలో మురికి కాలువాలను, సీసీ రోడ్డులను, నీటి బావులను ఎమ్మెల్యే.గోవింద రావు పరిశీలించారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అందరు సహకారంతో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండలప్రత్యేక ఆహ్వానితులు టి తిరుపతి రావు మాస్టర్, మండలటీడీపీ అధ్యక్షులుయాళ్ల నాగేశ్వరావు, ఎంపీడీఓ ఆర్ కాళీ ప్రసాద్ రావు, తహసీల్దార్ ఎన్ హనుమంత్ రావు, ఎస్సై మహమ్మద్ యాసిన్ హౌసింగ్ ఎ ఈ మాధవ్ రావు, పి ఆర్ జె ఈ హిమ సాగర్, ఆర్ డబల్యూ ఎస్ జె ఈ ఈ ఎ సాగర్ వైస్ ఎంపీపీ ఎస్ వైకుంఠ రావు, చెట్టు శ్రీను, సర్పంచ్ సురేష్, ఎంపీటీసీ తల్ల శంకర్ రావు, పోతురాజు శ్రీధర్, ఎన్ సాయి కృష్ణ పట్నాయక్, సచివాలయసిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మేలైన యాజమాన్య పద్ధతుల్లో అధిక దిగుబడులు



విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: మేలు రకాల విత్తనాలు రైతులకు సరఫరా చేస్తే యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు కలుగుతాయని శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యులు గొండు శంకర్ అన్నారు. శ్రీకాకుళం రూరల్ మండలం రాగోలు వ్యవసాయ పరిశోధన కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల పంటలు మేలైన పద్దతులు సాగు చేసే విధానం పంట దిగుబడ ల పై శిక్షణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు అధిక దిగుబడులు ఇచ్చే పంటలు పండించేందుకు తగిన విత్తనాలను రైతులకు పంపిణీ చేయాలని ఎప్పటికప్పుడు కాలానుకూలంగా, వాతావరణం పరిస్థితులు బట్టి విత్తనాలు పంపిణీ చేయాలని తెలిపారు. ముఖ్యంగా వాణిజ్య పంటలు, అపరాల పంటలు రైతులు ఎక్కువగా ఆసక్తి కనబరచాలని అందుకు తగ్గట్టుగా రైతులకు అవగాహన కల్పించాలి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ పరిశోధన కేంద్రంలో వివిధ రకాల పంటలు కొత్త రకాల దిగుబడులు ఇచ్చే విత్తనాలు తయారీ పంట పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు స్థానిక నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

భూసార పరీక్షలను వినియోగించుకోండి

విశాలాంధ్ర-నందిగాం: భూసార పరీక్షలను రైతులు వినియోగించు కోవాలని వ్యవసాయాధికారి శ్రీకాంతవర్మ అన్నారు. నందిగాంకి చెందిన రైతు పురిట తిరుపతిరావు పొలంలో గురువారం మట్టి నమూనాలు సేకరించి భూసార పరీక్షలు చేపట్టారు. భూసార పరీక్షలు చేసుకుంటే ఎరువుల వినియోగం తగ్గి పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

జీరు రాజేశ్వరి కి ఉత్తమ సర్పంచ్ అవార్డు

అవార్డు అందుకుంటున్న రాజేశ్వరి

విశాలాంధ్ర-నందిగాం: మండలం గొల్లురు పంచాయతీ సర్పంచ్ జీరు రాజేశ్వరి కి ఉత్తమ సర్పంచ్ అవార్డు జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ, గొండు శంకరరావు లు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలే ముఖ్యం ప్రజాస్వామ్య చరిత్రలో పంచాయతీలకే ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. గ్రామపంచాయతీ సక్రమ నిర్వహణ దేశానికే ప్రగతి అభివృద్ధికి సూచిక అనే జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ అన్నారు. జిల్లా పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. ఉత్తమ సర్పంచ్ గా అవార్డు అందుకున్న రాజేశ్వర్ కి ముఖ్య నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, అభినందనలు తెలియజేశారు.

రూ.258 కోట్లతో మత్స్యకార భరోసా

- సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అచ్చెన్న

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: చేపల వేట నిషేధం సమయంలో మత్స్యకారుల కు ఆసరాగా రాష్ట్రంలో రూ.258 కోట్లను మత్స్యకార భరోసా అందజేసు న్నట్టు రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్యశాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. మండలంలోని బుడగట్ల పాలెం గ్రామాన్ని ఈ నెల 26వ తేదీన సీఎం చంద్రబాబునాయుడు సందర్శించి మత్స్యకార భరోసా అందజేయనున్నారు. ఈ పర్యటన ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు గతంలో ఇచ్చిన మొత్తాన్ని రెట్టింపు చేసి మత్స్యకార కుటుంబాల్లో సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్టు చెప్పారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు కనీసం బోట్లు, వలలు పంపిణీ చేయలేని దుస్థితి అని చెప్పారు. గత ప్రభుత్వం అనర్హులకు, ఆ పార్టీ సానుభూతిపరులకు మాత్రమే రూ.10 వేలు చొప్పున అందజేశారని విమర్శించారు. సీఎం పర్యటన నేపథ్యంలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లను పోలీసు, విద్యుత్, రెవెన్యూ, అగ్నిమాపక ఇతర శాఖాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి, జిల్లా తెదేపా మాజీ అధ్యక్షుడు చౌదరి నారాయణమూర్తి, మండల తెదేపా అధ్యక్షుడు బెందు మల్లేశ్వరరావు, కూటమి నేతలు పైడి ముఖలింగం, గాలి వెం కటరెడ్డి, స్థానిక సర్పంచ్ అలుపల్లి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభ కోసం ఏర్పాట్లు: బుడగట్లపాలెంలో సీఎం సభను సక్సెస్ నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిలు సమీక్షిం చారు. అన్ని శాఖాధికారులతో సమీక్షించి అవసరమైన ఏర్పాట్లపై చర్చించారు. ముఖ్యమంత్రి మత్స్యకారులు, పార్టీ శ్రేణులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. హెలీపాడ్, రూట్ మ్యాప్, పోలీసు బందోబస్తు తదితర అంశాలపై తగు సూచనలు చేశారు. సీఎం పర్యటనలో అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ (ఏఎస్-ఎల్) నిర్వహించి ముందస్తు భద్రత ఏర్పాట్లపై సూచించారు. హెలీపాడ్ చుట్టూ బారికేడ్లు ఏర్పాటు, సభా వేదిక భద్రత, మత్స్యకారులతో ముఖాముఖీ, అవ వారి గుడి సందర్శన తదితర చోట్ల పోలీసు బందోబస్తు, సీసీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాట్లు, ట్రాఫిక్ అం తరాయం లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ ఫర్మాన్ అహమ్మద్ ఖాన్, ఇంటిలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ అడిషనల్ ఎస్పీ ఏవీ రమణ, ఏఎస్పీ వి.శ్రీనివాసరావు, ఆర్డీవో కె.సాయి ప్రత్యూష, డీఎస్పీలు, ఇతర అధికార లు పాల్గొన్నారు.

నైతిక విలువలతోనే ఉత్తమ విద్య

ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: నైతిక విలువలతోనే ఉత్తమ విద్య అంది ఉన్నత స్థానాలకు చేరుకుంటారని అలాంటి నైతిక విలువలకు మారుపేరు కళ్యాణి ఆంగ్ల పాఠశాల అని రాష్ట్ర విప్, ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ కొనియాడారు. మండల కేంద్రమైన కవిటి కళ్యాణి ఆంగ్ల పాఠశాల 15వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత మార్చ్ ఫాస్ట్ అందరిని ఆకట్టుకుంది. విద్యార్థులు చేసిన పిరమిడ్స్ యోగ ఎంతగానో అలరించాయి.అనంతరం కరస్పాండెంట్ లోల్ల రాజేష్ అధ్యక్షతన సభ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అశోక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ కవిటి ఉద్యానవన ప్రాంతంలో నైతిక విలువలు కలిగి మంచి మార్గదర్శకంలో విద్యార్థులకు తీర్చిదిద్దుతున్న ఏకైక ప్రైవేట్ పాఠశాల కళ్యాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ అని అన్నారు. ప్రస్తుత రోజుల్లో కార్పొరేట్ వ్యవస్థలో కొనసాగుతున్న తరుణంలో విద్యార్థులకు నైతిక మానసిక విలువలతో పాటు సరైన విద్యను అందిస్తున్న కళ్యాణి స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి అభినందించారు. ఇప్పటికే చాలా మంది విద్యార్థులు ఐఐటి, జేఈఈ మెయిన్స్, నేవీ వంటి ఉన్నత చదువులకు వెళ్లారని ఇంకా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉందని అన్నారు. అనంతరం ఎల్కేజీ నుండి ఏడవ తరగతి వరకు విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిన్నారులు వేసిన లవకుశ పాట, భరతనాట్యం, గోపికమ్మ పాట, వెల్కమ్ సాంగ్, అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద వంటి ఏకపాత్రాభినయాలు, పుణ్యభూమి నాదేశం దేశభక్తి గీతం వంటి దేశభక్తి నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధనుంజయ మజ్జి,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు,రిటైర్డ్ ప్రిన్సిపల్ ప్రగడ వెంకటరమణ,మాజీ జడ్పిటిసి సభ్యులు బి. రమేష్, మాజీ సర్పంచులు పాండవ చంద్రశేఖర్, ఏ. మధు, ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం బి. మల్లేశ్వరరావు, బి.సురేష్, ప్రిన్సిపల్ బిందు మాధవి, ఏవో రాణి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

క్రీడలతో యువతకు భవిష్యత్

- టీ 20 జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీని ప్రారంభించిన ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: క్రీడలతో యువతకు మంచి భవిష్యత్తు ఉంటుం దని ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్ట ణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో టీ-20 జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వేసవి సెలవుల్లో యువతను, క్రీడాకారుల ను ప్రోత్సహించేందుకు క్రికెట్ పోటీలు ప్రారంభించ డంపై నిర్వాహకులను అభినందించారు. క్రీడలకు ఆమదాలవలస నియోజకవర్గం పుట్టినిల్లుని, ఎం తోమంది క్రీడాకారులు ఈ మైదానం నుంచే జాతీ య, అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని తెలిపా రు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడారంగంలో రాణించేందుకు తల్లిదండ్రులు తగిన ప్రోత్సాహం అందజేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యో గాలు సాధించేందుకు క్రీడారంగం ద్వారా మూడు శాతం వరకు రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలి పారు. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను మరింత బలోపేతం చేస్తూ, క్రీడాకారులను మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటూ పోటీలను ప్రారంభించా రు. క్రికెట్ పోటీలు ప్రారంభంలో భాగంగా ఎమ్మెల్యే కాసేపు బ్యాట్ పట్టుకుని క్రికెట్ ఆడుతూ సందడి చేశారు. మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. క్రీడల ద్వారా ఆరోగ్యవంతంగా జీవించేందుకు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడలను ప్రోత్సహిస్తూ ముందుకు తీసుకుపోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, క్రికెట్ టోర్నమెంట్ నిర్వహకులు తమ్మినేని విద్యాసాగర్, జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలము రలీకృష్ణ, సెక్రెటరీ హసన్ రాజా, కౌన్సిలర్ రవికు మార్, ట్రెజరర్ సైలని, స్పెషల్ బ్రాంచ్ విశాఖపట్నం సీఐ ఇలియాస్ మహమ్మద్, సీనియర్ క్రికెటర్ రాధాకృష్ణ, పట్టణ టిడిపి అధ్యక్షులు మురళీ ధర రావు, నారాయణపురం ప్రాజెక్ట్ చైర్మన్ సనపల డిల్లేశ్వరరావు, టిడిపి నాయకులు బోర గోవింద రావు, అలాగే గ్రౌండ్ టీం క్రీడాకారులు ఆటగాళ్లకు సహకరించారు. స్కోరర్ గా ఈశ్వరరావు వ్యవ హరించారు.

ప్రగతి పాలనకు పంచాయతీలే మూలం

సర్పంచ్‌లను సత్కరించిన జెడ్పి చైర్పర్సన్, ఎమ్మెల్యే



విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: పాలనా ప్రగతికి పంచాయతీలే మూల స్తంభాలని జెడ్పి చైర్పర్సన్ పిరియ విజయ అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెడ్పి సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పటిష్టమైన పరిపాలనా విధానం, స్థానిక ప్రభుత్వాల్లో ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. నిరంతరం పౌర సేవలందించే ప్రజా ప్రతినిధులకు అధికారులు, ఉద్యోగులకు ప్రజల్లో ఎల్లప్పుడూ గుర్తింపు, గౌరవం ఉంటాయన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ఏర్పడిన నాటి నుంచి ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన కోసం జిల్లా పరిషత్, మండల పరిషత్, గ్రామ పంచాయతీలు ఎంతగానో కృషి చేస్తున్నాయన్నారు. జెడ్పి చైర్ పర్సన్ బాధ్యతలు నిర్వర్తించడంతో ఎన్నెన్నో కార్య క్రమాలు చేపట్టే అవకాశం లభించిందని ఆమె అన్నారు. జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థల ప్రతినిధులు, స్థానిక సంస్థల్లో పనిచేసే అధికారులు, ఉద్యోగులను సత్కరించడం ఆ వ్యవస్థకు ఇచ్చే గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ తాను తొలుత ఎంపిటిసిగా, సర్పంచ్ గా జనం నుంచి ఎన్నిక కావడం ద్వారా జనానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పౌరుల సమస్యలు తెలుసుకుంటూ పరిష్కరిస్తూ ఎమ్మెల్యే స్థాయికి చేరుకున్నానన్నారు. పంచాయతీరాజ్ వ్యవస్థ ద్వారా గ్రామీణాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పంచాయతీరాజ్ ఉద్యమాన్ని నడిపిస్తూ వ్యవస్థను మరింత పటిష్టం చేయడంలో సర్పంచ్ల సంఘం కృషి ప్రశంసనీయమైనదన్నారు. అనంతరం జిల్లాలోని పలువురు గ్రామ పంచాయతీ సర్పంచ్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉద్యోగులను జెడ్పి చైర్పర్సన్ పిరియా సాయిరాజ్, ఎమ్మెల్యే గొండు శంకర్ సత్కరించి సర్టిఫికెట్లు, జ్ఞాపికలు అందజేశారు. శాలిహుండాం పంచాయతీ సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, కార్యదర్శి పల్లంటి సురేష్ రూపొందించిన లోగోను జెడ్పి చైర్పర్సన్, ఎమ్మెల్యే, జెడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్రాజా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యుడు సురవరపు నాగేశ్వరరావుతో పాటు పలువురు సర్పంచ్లు, పంచాయతీరాజ్ అధికారులు, ఉద్యోగులు, జెడ్పి సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం: జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన కస్తూర్భాగాంధీ బాలికాశ్రమ పాఠశాల విద్యార్థులకు స్థానిక అలయన్స్ క్లబ్ ప్రతినిధులు ఆర్థిక సహాయాన్ని అందజేసారు. గత డిసెంబర్ నెలలో విశాఖపట్నంలో జరిగిన రాష్ట్రస్థాయి నెట్ బాల్ సబ్ జూనియర్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి అర్హత సాధించిన విద్యార్ధినులు జి. అంజలి(8వ తరగతి), పి. హైమావతి(9వ తరగతి)ల ఖర్చుల నిమిత్తం 6వేల రూపాలయను క్లబ్ ప్రతినిధులు ప్రిన్సిపల్ పి. శిరీష సమక్షంలో గురువారం అందించారు. క్లబ్ అధ్యక్షులు లోపింటి నర్సింహమూర్తి మాట్లాడుతు క్రీడాకారులను ప్రోత్సహించే దృక్పధంతో క్లబ్ ప్రతినిధి బత్తుల వెంకటరమణ చొరవతో ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు చెప్పారు. ఆత్మస్థైర్యంతో క్రీడాకారులు ఈ నెల 26 నుండి 28వరకూ ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని జైపాల్ సింగ్ స్టేడియంలో జరగబోవు జాతీయ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని ఇచ్ఛాపురం కీర్తినిచాటాలని క్లబ్ ప్రతినిధులు ఆకాంక్షించారు. కార్యక్రమములో పాఠశాల పి.ఈ.టి భారతి, అలయన్స్ క్లబ్ పి. ఆర్. ఓ దక్షత గోపినాథ్, సభ్యులు బాలకృష్ణ, బుజ్జి, బత్తుల రామారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-టెక్కలి: రావివలస 33/11 కెవి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. రావివలస సబ్ స్టేషన్ పరిధిలో టెక్కలి టౌన్ వన్, కే కొత్తూరు, రావివలస ఎస్ఎస్ హెచ్ఓ, లింగాలవలస, తలగాం, బన్నువాడ, టెక్కలి టౌన్, డివిజన్ కార్యాలయ ఫీడర్ల గ్రామాలకు ఉదయం 10:00 గంటల నుండి 11 గంటల వరకు నిర్వాహన నిమిత్తం విద్యుత్ సరఫరా అంతరాయం కలుగుతుందని, కావున విద్యుత్ వినియోగదారులు అంతరాయానికి సహకరించాలని విద్యుత్ అధికారులు కోరారు.

కోటబొమ్మాళి పాఠశాల కీర్తి చాటండి

మండల టాపర్లకు అభినందనలు

విశాలాంధ్ర సంతబొమ్మాళి/కోటబొమ్మాళి: విద్యాపరంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించి కోట బొమ్మాళి పాఠశాల కీర్తి ప్రతిష్టలు చాటాలని జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు బోయిన రమేష్ విద్యార్థులను కోరారు. స్థానిక జెడ్పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి. గోవిందరావు అధ్యక్షతన పాఠశాలలో పదోతరగతిలో మండలస్థాయిలో పథ్రమ, తృతీయ స్థనాలు పొందిన విద్యార్థుల అభినందన సభ గురువారం జరిగింది. 589 మార్కులు సాధించి పథ్రమ స్థనం కైవసం చేసుకున్న సకలాభక్తుల కీర్తికను, అలాగే 581 మార్కులతో మండల తృతీయ, పాఠశాలలో ద్వితీయ స్థనాం సాధించిన బొమ్మళి రేవతిని ఈ సందర్భంగా ముఖ్య అతిథి బోయిన రమేష్ అభినందించారు. కోటబొమ్మాళి కి చెందిన పట్నాయకుని ప్రసాద్ వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్ధంగా ప్రధమ స్థనానికి రూ.1000లు, ద్వితీయ స్థానానికి రూ. 500లు నగదు బహుమతి అందజేశారు. అలాగే శ్రకాకుళానికి చెందిన నందిగాం కామేశ్వరరావు కీర్తికకు రూ. 589లు, పాఠశాల ఉపాధ్యాయుడు ఎస్. సంజీవరావు రేవతికి రూ.581లు బహుమతిగా అందజేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సంజీవరావు, నీలాచలంనాయుడు, వాసుదేవరావు, గేదెల పాపారావు, చల్ల రాము, తులసీరావు పాల్గన్నరు.

పదిలో సత్తా చాటిన పెదవంక విద్యార్థి

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలంలో బాతుపురం పంచాయితీ పెదవంక గ్రామానికి చెందిన తెప్పల రోహిత్ పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో సత్తా చాటారు. రోహిత్ కాశీబుగ్గ స్మార్ట్ స్కూల్లో పదో తరగతి చదివి ఈ ఏడాది పబ్లిక్ పరీక్షల్లో 600 మార్కులకు 590 మార్కులు సాధించారు.

నరసన్నపేట సివిల్ మెజిస్ట్రేట్, హరిప్రియకు పాలకొండ బదిలీ

విశాలాంధ్ర-నరసన్నపేట: నరసన్నపేట జుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్, జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, మెజిస్ట్రేట్, చందక హరిప్రియకు పాలకొండ బదిలీ అయ్యింది. గత మంగళవారం బదిలీ ఆదేశాలు జారీ చేయటంతో జడ్జ్, హరిప్రియకు బదిలీ అయినట్లు స్పష్టం చేశారు. ఈమె సివిల్ జడ్జిగా మూడు సంవత్సరాలు నరసన్నపేట కోర్టులో విధులు నిర్వహిస్తూ, మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించారు. ఈ న్యాయమూర్తి స్థానంలో శృంగవరపుకోట సివిల్ కోర్టు నుండి జడ్జ్, ఎస్.వాణి నరసన్నపేట సివిల్ కోర్టుకు జడ్జిగా రానున్నారు.

పంచాయతీలే దేశానికి పట్టుకొమ్మలు

విశాలాంధ్ర-కంచిలి: మండల పరిషత్ కార్యాలయంలో జాతీయ పంచాయితీ రాజ్ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంపీపీ పైలా దేవదాసు రెడ్డి మాట్లాడారు. దేశానికి పంచాయితీ లె పట్టుకొమ్మలు అని మన రాజ్యాంగం లో 29 అంశాలను పొందు పరుస్తూ 11వ షెడ్యూలు ప్రకారం మూడంచెల పంచాయతీ విధానాన్ని అమలు చేసి పంచాయితీ లను పటిష్ఠం చేయడం లో వెన్నెముక గా రాజ్యాంగం కల్పించిన విషయాలను తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపిడిఓ, ఎంపీటీసీ లు సర్పంచులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-సోంపేట: శుక్రవారం సోంపేట మండలం బుషాభద్ర సబ్‌స్టేషన్ పరిధిలో చెట్లు కొమ్మలు కొట్టే కార్యక్రమం ఉన్నందున శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పలాస ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విఘ్నేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. బాతుపురం ఫీడర్ పరిధిలో గల హంసమురా, ఎంజీపురం, బకుడా, బాతుపురం, గౌడ గురంటి, చిన్నకోస్ట, పెద్దకోస్ట, అంబటి కంబారం తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

ఉగ్రవాద దాడులపై జనసేన నిరసన



విశాలాంధ్ర-పోలాకి: కాశ్మీర్లో భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదుల దాడులను తీవ్రంగా ఖండిస్తూ ఈ దాడిలో మరణించిన 28 మంది భారతీయ కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు జనసేన నాయకులు బలగ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంకాలం పోలాకి మెయిన్ రోడ్ లో ర్యాలీ నిర్వహించారు. దారి పొడవున కొవ్వొత్తులతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు ఆ ప్రాంతవాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఘనంగా పెదవంక పాఠశాల వార్షికోత్సవం

విశాలాంధ్ర-వజ్రపుకొత్తూరు: మండలం బాతుపురం పంచాయతీ పెదవంక మండల పరిషత్ పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో పాఠశాల ఎస్.ఎం.సి చైర్మన్ ఇరోతు లలితకుమార్ మాట్లాడుతూ పెదవంక పాఠశాల ఉపాధ్యాయుల సహకారంతో ఇద్దరు విద్యార్థులు నవోదయకు ఎంపికయ్యారని అన్నారు. గ్రామస్తుల సహకారంతో పాఠశాల మరింత అభివృద్ధి జరిగాయన్నారు. అనంతరం నిర్వహించిన చిన్నారుల జానపద నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రధానో పాధ్యాయులు రెయ్యి ఢిల్లేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సర్పంచ్ సృజన లక్ష్మీనారాయణ, పూర్ణచంద్రరావు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు సుభాష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

చర్యకు ప్రతి చర్య తీసుకుంటాం...
- బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: జమ్మూ కాశ్మీర్ లో పర్యాటకుల పై ఉగ్రవాదులు జరిపిన దాడులు పిరికి పంద చర్యగా దేశావ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయనీ, ఈ దాడిలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఇద్దరు పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం హృదయావిధారకమని బీజేపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు అన్నారు. ఈ దాడిని నిరసిస్తూ శ్రీకాకుళం జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో అన్ని నియోజకవర్గాలలో ర్యాలీలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. హెూం మంత్రి అమిత్ షా ఆధ్వర్యంలో ఇప్పటికే 35 విమానాలను ఏర్పాటు చేసి 4500 మందిని ఇప్పటికే వారి స్వస్థలాలకులి తరలించారన్నారు. దాడికి పాల్పడిన ఉగ్రవాదులను ఎక్కడ వున్నా వదిలే ప్రసక్తి లేదన్నారు. దేశం మొత్తం బాధిత కుటుంబాల వెంట ఉందని న్యాయం జరిగేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

మౌళిక సదుపాయాల కల్పనే లక్ష్యం
- పీయూసీ చైర్మన్ కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు: ప్రతీ గ్రామంలో మౌళికవసతులు, సదుపాయాల కల్పనే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని పీయూసీ చైర్మన్, ఎంఎల్ఎ కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రం పొందూరులో సచివాలయం, ఎస్ డబ్ల్యూపీసీ ప్రారంబోత్సవంలో పాల్గొని మాట్లాడారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో కీలక మౌళికవసతుల కల్పనలో అలక్ష్యం కారణంగా రాష్ట్రం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రతీ గ్రామానికి రోడ్లు, కాలువలు, నిర్మించడం తో పాటు త్రాగునీరు అందించాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమన్నారు. తన నియోజకవర్గంలోను అభివృద్ధి, సంక్షేమమే ముఖ్యమన్నారు. నియోజకర్గంలో అభివృద్ధికి కొంతమంది మోకాలడ్డుతున్నారని అటువంటివారిని ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. రోడ్ల నిర్మానానికి ఎన్ని నిధులు అవసరమైనా తాను తీసుకువస్తానని అధికారులు అం దుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సీహెచ్ రామ్మోహన్, ఎంపీపీ కె. ఉషారాని, సర్పంచ్ ఆర్. లక్ష్మి, తహసీల్దార్ వెంకటేష్ రామానుజులు, ఎంపీడీవో9 మన్మధరావు, పీఆర్ డీఈ చంద్రశేఖర్, ఏఈ సత్యనారా యణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ కామరాజు, ఈవో మోహన్ బాబు, ఏఎంసీ మాజీ చైర్మన్ ఎ. రాము, నాయకులు బలగ శంకరబాస్కర్, సీపాన శ్రీరంగనాయకులు, బాడాన శేషగిరి, ఖండాపు శ్రీను, డి. జగన్మోహనరావు, బి. సత్యం తదితరులు ఉన్నారు.

ఉత్తమ సేవలకు అవార్డులు..

విశాలాంధ్ర-మందస: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన సచివాలయం సిబ్బందికి ఎంపీడీవో ఎన్. రమేష్ నాయుడు ప్రశంస పత్రాలను అందజేశారు. గురువారం మండల పరిషత్ సమావేశ మందిరం లో ఎంపీపీ డొక్కరి దానయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో ముందుగా ఎంపీడీఓ రమేష్ నాయుడు కు ఎంపీపీ డొక్కరి దానయ్య, కార్యదర్శులు,మండల పరిషత్ సిబ్బంది సన్మానం చేశారు. అనంతరం కుమ్మరి కుర్మారావు,పంచాయతి కార్యదర్శి, నారాయణపురం, నగిరి శ్రావణ్ కుమార్, డిజిటల్ అసిస్టెంట్, బైరిసారంగపురం, సవర ఇలియరాజ,ఇంజినీరింగ్ అసిస్టెంట్, తాళ్ళగురంటి, దువ్వాడ కీర్తన, వెల్ఫేర్ అసిస్టెంట్, సొండిపూడి, దాసరి హర్ష, మహిళా సంరక్షణ కార్యదర్శి, భోగాపురం సచివాలయాల ఉద్యోగులకు ఎంపీడీవో ఎన్ రమేష్ నాయుడు. ఎంపీపీ డొక్కరి దానయ్య అవార్డు లను అందజేశారు. ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన ఉద్యోగులు గ్రామాల్లో ప్రజలకు విశేషమైన సేవలను అందించారు. ప్రభుత్వపరంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడంలో విశేషంగా కృషి చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి బి. రుషేశ్వర రావు, ఈఓ ఆర్డీ జయ ప్రకాష్, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పంచాయతీల అభివృద్ధి

విశాలాంధ్ర-కవిటి: గ్రామ ప్రజల భాగస్వామ్యంతోనే పంచాయతీల అభివృద్ధి సాధ్యమని ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ అన్నారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ

సందర్భంగా ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. గ్రామ పంచాయతీల ద్వారానే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, కార్యాలయ సిబ్బంది, సర్పంచులు, ఎంపీటీసీలు ఎంపీపీ కడియాల పద్మను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యాలయ సిబ్బంది, ఎంఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. కవిటి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ పూడి లక్ష్మణరావు అధ్యక్షతన జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవము సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూడి లక్ష్మణరావుకు పంచాయతీ సిబ్బంది ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమం లో ఈవో వీరభద్ర స్వామి,బెందాళం రమేష్, పంచాయతీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

వరక గ్రామంలో: మండలంలోని వరక గ్రామ పంచాయతీ సచివాలయంలో సర్పంచ్ సావిత్రి పూరియా అధ్యక్షతన పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామసభలో సమస్యలపై చర్చించారు. సచివాలయ ఉద్యోగులచే సర్పంచ్ సావిత్రి పురియ మరియు పంచాయతీ కార్యదర్శి మామిడి హరికృష్ణ కు సన్మాన కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొన్నారు.

కొత్తూరులో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర - కొత్తూరు: ఎంపీటీసీలు అందరూ మూకుమ్మడిగా కాశ్మీర్‌లోని పహల్గాంలో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ రెండు నిమిషాలు పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో లోతుగెడ్డ తులసీ వర ప్రసాద్‌రావు మాట్లాడుతూ 1992లో భారత రాజ్యాంగం 73వ చట్ట సవరణ జరిగింది. ఈ సవరణ ద్వారా గ్రామ, జిల్లా స్థాయిలలో గ్రామ పంచాయతీల ద్వారా పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడింది. ఆ సవరణ 1993, ఏప్రిల్ 24 నుండి అమలులోకి వచ్చిందనీ ఆయన తెలిపారు. పంచాయతీ రాజ్ సంస్థలో యొక్క మూడు అంచెల వ్యవస్థలు ఉంటాయని ఆ మూడు స్థాయిలు గ్రామ పంచాయతీ (గ్రామ స్థాయి), మండల పరిషత్ లేదా బ్లాక్ సమితి లేదా పంచాయతీ సమితి (బ్లాక్ స్థాయి), మరియు జిల్లా పరిషత్ (జిల్లా స్థాయి) అని ఆయన తెలిపారు. బల్వంత్ రాయ్ మెహతా పంచాయతీరాజ్ పితామహుడిగా ప్రసిద్ధి చెందారు. ఆధునిక భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థకు తిరిగి రూపకల్పన చేసే ఉద్దేశ్యంతో బల్వంత్ రాయ్ మెహతా కమిటీ 1950లలో ప్రారంభించబడిందనీ తెలిపారు. గ్రామ స్థానిక ప్రభుత్వంలో,

ఆరోగ్యం, మహిళా అభివృద్ధి, పిల్లల ప్రాథమిక విద్య, పిల్లల అభివృద్ధి, స్థానిక ప్రభుత్వంలో మహిళల భాగస్వామ్యం, వ్యవసాయ అభివృద్ధి మొదలైన ప్రత్యేక రంగాలలో గ్రామాన్ని అభివృద్ధి చేయడంలో పంచాయతీ రాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందనీ లోతుగెడ్డ తులసి వరప్రసాద్ రావు అన్నారు. అనంతరం జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా ఎంపిటిసిలకు ఎంపిడిఓ, మండల పరిషత్ కార్యాలయం అధికారులు సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మరియు ఈవోపీఆర్డి, సూపర్డెంట్, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి సాహితీ పోటీల విజేతలు వీరే

- విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయటమే ఉద్దేశం
- విజేతులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేత
- ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి.నాగేశ్వరరావు

విశాలాంధ్ర-టెక్కలి: ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్మెంట్ ఇంజినీరింగ్ కళాశాల ఈనెల 23,24 తేదీల్లో నిర్వహించిన జాతీయ స్థాయి సాహిత్య పోటీల్లో తమిళనాడు, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్కు చెందిన 9 కళాశాలల నుండి 350 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ కనపరిచారని ఐతమ్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సాహిత్య పరంగా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయుటకు 5 విభాగాల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతి, ప్రశంసా పత్రాలను అందజేశామన్నారు. ఫ్లాష్ ఫిక్షన్ విభాగంలో మొదటి బహుమతిని ఎస్ఆర్ఎం చెన్నైకి చెందిన జి.వివేక్ వర్ధన్, రెండవ,

మూడవ బహుమతులను ఐతమ్కు చెందిన ఎ.సుధారాణి, వి.హర్ష స్క్రీన్ప్లే రైటింగ్ కాంపిటేషన్లో ఐతమ్ విద్యార్థులు కె.నిఖిల, పి.ఆర్. రోహిత్లు మొదటి, రెండు స్థానాలు పొందగా మూడవ బహుతమతిని ఎచెర్ల శివానీ కళాశాల, డ్రామాటిక్ పెర్ఫార్మెన్స్ ఐతమ్ మృదుల బృందం విజేతలుగా ఎంపికయ్యారన్నారు. అలాగే ఫిల్మ్ వ్యూ ఛాలెంజ్లో ఐతమ్ విద్యార్థులు డి.ప్రియా, కె.షర్మిల, కె.నవీన్ కుమార్, లిటరసీ క్విజ్ పి.కృపారాణి, కె. జ్ఞానేశ్వర్, పి.ప్రవీణ విజయం సాధించారన్నారు. ఈ పోటీలను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్.శ్రీనివాసరావు, బిఎస్ఇండ్ హెచ్ విభాగాధిపతులు డాక్టర్ రత్న మణి, డాక్టర్ ఎం.రమణయ్యలతో పాటు డాక్టర్ పాపినాయుడు, నడిమింటి శైలజల పర్యవేక్షణలో జరిగాయని డైరెక్టర్ ప్రొఫెసర్ వివి. నాగేశ్వరరావు పేర్కొన్నారు.

అంతర్గత ఆడిట్ వలన అధిక ప్రయోజనం

విశాలాంధ్ర-మందస: మండల పరిధిలో గల అన్ని గ్రామ సంఘాలతో పాటు ప్రతీ స్వయం శక్తి సంఘాలకు కూడా అంతర్గత ఆడిట్ చేయించుకోవడం వల్ల సంఘ సభ్యులకు అధిక ప్రయోజనం ఉంటుందని వెలుగు, ఐటిడిఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. గురువారం స్థానిక మండల సమాఖ్య సమావేశ మందిరంలో గ్రామ సంఘాలు నిర్వహిస్తున్న పుస్తకాలను తనిఖీ చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం అన్ని మహిళా సంఘాలలో కూడా ఎక్కువ మొత్తంలో లావాదేవీలు జరుగుతుండడం వలన నిధుల దుర్వినియోగం మరియు అవకతవకలు జరగకుండా ,సభ్యులందరికీ పారదర్శకంతో జవాబుదారీ తనంగా ఉండే విధంగా ప్రభుత్వం కమ్యూనిటీ ఆడిట్ వ్యూహంను అమలు చేయమని ఆదేశించిందని అన్నారు. దీనిలో భాగంగా అన్ని సంఘాలకు కూడా తప్పని సరిగా అంతర్గత ఆడిట్ ను నిర్వహించి సభ్యులకు ఆర్థిక అక్షరాస్యతను వివరించారు. అన్ని సంఘాలలో కూడా క్షుణ్ణంగా తీర్మానం పుస్తకాన్ని పరిశీలించడంతో పాటు ఆర్థిక లావాదేవీలను సంఘం వారీగా, సభ్యురాలు వారీగా, పొదుపులు, అప్పులు, ఆదాయాలు, ఖర్చులు, మొదలగు అన్ని అంశాలను కూడా సభ్యులందరికీ అర్థమవునట్లు పుస్తక నిర్వహణ ఉండాలని ఆదేశించారు. పుస్త నిర్వహణ లెక్కలు సరిగా లేని కొన్ని గ్రామాలలో అమాయకులైన చదువు రాని మహిళలు అనవసరంగా నష్టపోతున్న విషయాలను గుర్తు చేశారు. పుస్తక నిర్వహణ సరిగా లేని గ్రామ సంఘాలలో వి.వో.ఏ. సంబంధిత క్లస్టర్ కో ఆర్డినేటర్ తదితర సిబ్బందిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో క్లస్టర్ కోఆర్డినేటర్ తారక మోహన్ తో పాటు సంబంధిత వివోఏలు హాజరయ్యారు.

ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వ ఆమోదం హర్షణీయం

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఎస్సీ వర్గీకరణకు ప్రభుత్వం ఆమోదం తెలపడం ఎంతో హర్షణీయమని నాయకులు లోపింటి నారాయణరావు అన్నారు. ఆమదాలవలస పట్టణం లో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గురువారం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, సీఎం చంద్రబాబు నాయుడు, మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. 1995 నుంచి 20 25 వరకు వర్గీకరణ ఉద్యమానికి సహాయ సహకారాలు చంద్రబాబునాయుడు అందించారన్నారు. గతంలో 2000 సంవత్సరంలో వర్గీకరణ చేసారని, దానివలన మాదిగలు చాలా లాభపడ్డారని, మందకృష్ణ మాదిగ యం ఆర్ పి యస్ పోరాటాన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు విస్తృత పరిచారన్నా రు. కీలకమైన దశలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమ లక్ష్యాన్ని, వెనుకబడిన కులాలకు కూడా అందాలనే సంకల్పంతో సుప్రీమ్ కోర్ట్ లో ఏడు మంది సభ్యు ల ధర్మాసనాన్ని వేసి వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చేటట్లు సహకరించిన నరేంద్రమోదీకి తీర్పు వెలువడిన వెంటనే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు స్పందించి వర్గీకరణలు అమలు పరుస్తున్నందులకు, నాయకులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు గ్రామాల్లో నియోజకవర్గంలో సంబరాలు చేస్తున్నట్లు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో యం ఆర్ పి యస్ జిల్లా అధ్యక్షులు లోపింటి తెజేశ్వ్రరావు, సవలా పురపు భాస్కరావు, ఎంతఓ 2 టింగ రాజు, ఎచెర్ల మహాలక్ష్మి, నవిరి గణేష్, గొంటి రాము, కంటి పాక పార్వతి, ఎచెర్ల వైకుంతం, సవలపురపు రామారావు, కుర్మాన అశోక్, కుర్మాన గణేష్, మురపాక పందు, సవలపురపు శ్రీను, కుర్మాన రాజేశ్వ్రరావు, సవలపురపు అప్పారావు, గుండు చిన్నారావు,లోపింటి కృష్ణ, నవిరి మధు, కుర్మాన చంటి, మురళి పాల్గొన్నారు.

దేశ ద్రోహుల ఏరివేత చర్యలు చేపట్టాలి

విశాలాంధ్ర-టెక్కలి: జమ్మూకాశ్మీర్లో బైసరన్ ప్రాంతంలో పర్యటకుల పై ఉగ్రవాదులు దాడి చేసి 28 మందిని హతమార్చడాన్ని జనసేన, బిజెపి పార్టీ నాయకులు తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పిలుపు మేరకు మృతులకు సంతాపం తెలియజేస్తూ 3 రోజులు పాటు సంతాప కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ కణితి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం రాత్రి మండల కేంద్రంలో స్థానిక డిగ్రీ కళాశాల సమీపంలో ఉన్న వివేకానంద విగ్రహం వద్ద జనసేన, బిజెపి నేతలు కార్యకర్తలతో నిరసన ర్యాలీ నిర్వహించి మృతులకు సంతాపం తెలియజేశారు. ఈ సందర్భంగా కణితి కిరణ్ మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లో జరిపిన కాల్పులలో 28 మంది పర్యాటకులు మరణించారని తెలియగానే ప్రతి భారతీయుడ్ని బాధించిందని మృతుల కుటుంబాలకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతున్నాట్లు తెలిపారు. ఈ విషయంలో యావద్దేశం ప్రభుత్వానికి సైన్యానికి మద్దతుగా నిలబడాలని జనసేన తరపున కోరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ సత్య సాయిబాబా బోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం

విశాలాంధ్ర-హిరమండలం: మండలకేంద్రం హిర మండలం 2 సచివాలయం నకు సమీపంలో గల ప్రేమ సాయి వృద్ధాశ్రమంలో గురువారం భగవాన్ శ్రీ సత్యసాయి బాబా ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆశ్రమం అధ్యక్షులు అందవరం అబ్బాయి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజానికి శ్రీ సత్య సాయి బాబా బోధనలు ఎంతైనా అవసరమని సత్యము, ధర్మము, శాంతి, ప్రేమ, అహింస మార్గాలు బాబా బోధనలు నేటి సమాజం అనుసరించడం ద్వారా ప్రపంచ శాంతిని సాధించవచ్చునని అందరినీ ప్రేమించు అందరినీ సేవించు అనే వాక్యము ప్రతి ఒక్కరూ ఆచరించడం అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని ఆన్నారు.

బాబా సూక్తులు నేటి యువతకు ఎంతైనా అవసరమని హిరమండలం ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు ఆంధవరం వెంకట బుచ్చబ్బాయి కొనియాడారు. బాటసారులకు దాహార్తి తీర్చడం కోసం ఆశ్రమం ప్రాంగణంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. హిరమండలం మేజర్ పంచాయతీ పారిశుధ్య కార్మికులకు దుప్పట్లను,భవన నిర్మాణకార్మికులకు టోపీలను, పాదచారులకు గొడుగులను గురువారం పంపిణీ చేసి సాయి భక్తులు పలువురి మన్ననలను పొందారు. ఈ కార్యక్రమంలో హిరమండలం శ్రీ సత్య సాయి సేవ సంస్థల జోనల్ కన్వీనర్ చంటి మాస్టారు, ఆశ్రమ సమన్వయకర్త ఎస్ సాయిబాబా, గౌరవ అధ్యక్షులు అందవరం వెంకట సురేష్, జోస్యులు గోవింద శర్మ, సత్య సాయి మందిర్ కన్వీనర్ ఊన్న వెంకటరమణ, ఆశ్రమ మేనేజర్ కే నరసింహమూర్తి, ఆశ్రమ వాసులు భాస్కర్ రావు, జయరాం తదితరులు పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా పంచాయతీలు అభివృద్ధి చేయాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: రాజకీయాలకు అతీతంగా గ్రామ పంచాయితీలు అభివృద్ధి చేయాలని ఎం.పి.పి, ఆరంగి మురలీధర్ అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎం.పి.పి, మురలీధర్‌ను ఎం.పి.డి.ఓ, బొడ్డేపల్లి మధుసూధనరావు ఆధ్వర్యంలో ఎం.పి.టి.సిలు అందరూ శాలువా కప్పి, పుష్పగుచ్ఛమందించి, ఘనంగా సన్మానం చేశారు. అనంతరం ఎం.పి.పి, మురలీధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయితీలకు స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సంధర్భంగా మండలంలోని ఎంపిటిసిలకు ఎంపిపి, ఎంపిడిఓ ఉమ్మడిగా సన్మానాలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓ, కె.రేణుక, జెడ్పీటిసి ప్రతినిధి, చింతు రామారావు, ఎంపిటిసిలు, వైశ్యరాజు కేశవరాజు, నేతింటి రాజేశ్వరరావు, పాగోటి రాజారావు, రువ్వ వాసుదేవరావు, సురవరం పాపినాయుడు, అల్లు అసిరినాయుడు, వైస్ ఎంపిపి ప్రతినిధులు, పాగోటి రాజారావు, చింతల వెంకటరమణ, ఎంపిటిసి ప్రతినిధులు, పొట్నూరు సాయిప్రసాద్, బోయిన బాలకృష్ణ, మండల పరిషత్ కోఆప్టెడ్ మెంబర్, రమణ సాహు తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై అవగాహన

విశాలాంధ్ర-మందస: స్థానిక ముస్లిం కాలనీలో వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై గురువారం ముస్లింలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు ఫయజ్అహ్మద్ (ఘని) వక్ఫ్ చట్టం అమల్లోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరించారు. వక్ఫ్ పై వచ్చిన ఆదాయంతో పేదలకు గాని, ముస్లింల కోసం గాని ఖర్చు చేసిన దాఖలాలు లేవని, సవరణ చట్టం ద్వారా ముస్లింల అభివృద్ధి కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలాస నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ కన్వీనర్ రామానంద స్వామి, కమిటీ సభ్యులు గాంధీ, మందస మండల నాయకులు దుదిష్టి పాత్రో, శ్రీకాకుళం జిల్లా కిసాన్ మోర్చా వైస్ ప్రెసిడెంట్ రట్టి.లక్ష్మణ్ కుమార్, పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ సత్యసాయిబాబా ఆరాధన దినోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక మారుతీనగర్-1వ వీధిలో ఉన్న శ్రీ భగవాన్ సత్యసాయి బాబావారి మందిరంలో గురువారం శ్రీ సత్యసాయి బాబా వారి ఆరాధన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా వేకువజాము నుండి స్వామివారికి తండూలార్చన, అష్టోత్తర శతనామావళి పారాయణం, మహా నారాయణ సేవ నిర్వహించారు. సాయంకాలం స్వామివారికి పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించిన వల్లకిలో ఊరేగించారు. ఈ సంధర్భంగా ప్రత్యేక నామ సంకీర్తన, మంగళ హారతితో కార్యక్రమాలు ముగిసాయి. ఈ కార్యక్రమంలో సమితి కన్వీనర్, ఎం.ఎల్.నాయుడు, సమితి ప్రతినిధులు, జగ్గు నాయుడు, రామకృష్ణ, పాటోజు నాగేశ్వరరావు, ఆర్.అప్పలస్వామి, సుధ, నిర్మల, గోవిందరావు, వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

కనకదుర్గ దేవి వార్షికోత్సవంలో ఎంపీపీ

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం వాంద్రాయి గ్రామంలో గురువారం జరిగిన శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారు 13వ వార్షికోత్సవంలో మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు పాల్గొన్నారు. వాంద్రాయి ప్రజల ఆహ్వానం మేరకు ఆయన పాల్గొన్నారు. అమ్మవారినిదర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు పలువురు సర్పంచులు అధికారులు అభిమానులు పలువురు పాల్గొన్నారు. అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు గ్రామస్తులందరికీ అందాలని ఎంపీపీ కూర్మినాయుడు అమ్మవారిని కోరుకున్నారు.

జలమూరులో పంచాయతీరాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రం జలుమూరులో జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన పలు అంశాలను ఎంపీడీవో కే అప్పలనాయుడు తెలిపారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి మండల అధ్యక్షులు వాన గోపి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గ్రామస్థాయిలో పంచాయతీ శాఖ పనితీరుపై కృషి చేస్తున్న సిబ్బంది అందరినీ అభినందించి సత్కరించారు. అదేవిధంగా ఎంపీడీవో అప్పలనాయుడును ఈవోపీఆర్డి ఉమామహేశ్వరరావు ను ఎంపీపీ గోపి సత్కరించారు. పలువురు పంచాయతీ కార్యదర్శులను ఎంపీడీవో అప్పలనాయుడు, పంచాయతీ విస్తరణ అధికారి ఉమామహేశ్వరరావు సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

"సృజన"ను సన్మానించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-ఆమదాలవలస: పదవ తరగతి ఫలితాలలో అత్యుత్తమ మార్కు లు సాధించిన విద్యార్థులకు స్థానిక ఎమ్మెల్యే పి యుసి చైర్మన్ కూన రవికుమార్ ఫేస్ అకాడమీ ద్వారా విద్యార్థులను సన్మానించారు. గురువారం జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే కప్పు, టి20 క్రికెట్ పోటీలు లలో భాగంగా విద్యార్థులను సన్మానించారు. తొగరాం ప్రభుత్వ ఉన్నత పాఠశా లలో 586 అత్యధిక మార్కులు సాధించిన కూటీ కుప్పల సృజన ను విద్యాశాఖ అధికారులు ఎమ్మె ల్యే సమక్షంలో దు శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులలో ని

సృజనాత్మకతను వెలికి తీసి భవిష్యత్తు నిర్దేశిం చవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలో చదువు కున్న విద్యార్థులు అధిక శాతం మార్కులు సాధిం చినందుకు అభినందనలు తెలిపారు. తొగరాం ప్రభుత్వ పాఠశాలలో 70 మంది విద్యార్థులు పద వ తరగతి పరీక్ష రాయిగా అందరూ పాసై శత శా తం ఉత్తీర్ణతను నమోదు చేసుకున్నారు. సెంటర్లో పరీక్ష రాసిన విద్యార్థుల్లో సృజన 586 మార్కులు సాధించి టాపర్ గా నిలిచారు. దీంతో ఫేస్ అకాడ మీ విద్యా సంస్థ ఆధ్వర్యంలో సన్మానం చేశారు.

సారవకోటలో పంచాయతీ రాజ్ దినోత్సవం

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామ స్థాయిలో పల్లెల అభివృద్ధి చెందాలంటే పంచాయతీరాజ్ శాఖ సంపూర్ణ సహకారం ఉండాలని ఆనాడే పల్లెలు మంచి అభివృద్ధి చెందుతాయని సారవకోట మండల అధ్యక్షులు చిన్నాల కూర్మినాయుడు అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ఏర్పాటు నుండి దేశానికి పల్లెలే పట్టుకొమ్మలని కనుకనే పల్లెలు అభివృద్ధి చెందాలంటే పంచాయతీరాజ్ శాఖ పటిష్టంగా ఉండాలని ఆయన అన్నారు. అనంతరం మండల అభివృద్ధి అధికారి మురలీమోహన్ కుమార్‌కు, పంచాయతీ విస్తరణ అధికారికి పలువురు కార్యదర్శులకు సర్పంచ్లకు ఎంపీపీ సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యదర్శి, సర్పంచులు పాల్గొన్నారు. మండల అధ్యక్షులు కూర్మినాయుడుకు పలువురు సన్మానించారు.

పేద కుటుంబాలకు అమృత కలశాలు పంపిణీ

విశాలాంధ్ర-కవిటి : ఈమండల రాజపురం గ్రామానికి చెందిన శ్రీసత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం పలు గ్రామాల్లో నిరుపేద కుటుంబాలను ఎంపిక చేసి వారికి నెల రోజులకు సరిపడా కిరణా సరుకులను అందజేశారు. శ్రీసత్యసాయిబాబా ఆరాధన మహోత్సవం సందర్భంగా కొత్తకొజ్జిరియా గ్రామంలో జమ్మల నరసమ్మ, కొత్తపాలెంలో కర్రి బాలమ్మ, తొత్తిడిపుట్టుగలో పైకాల నూకాలుకు కిరాణా సరుకులు అందజేశారు.

శ్రావ్యను సన్మానించిన జాగృతి

విశాలాంధ్ర-సోంపేట: ఈ మండలం కొర్లాం గ్రామానికి చెందిన సిహెచ్ శ్రావ్య లలితాంజలిని అదే గ్రామానికి చెందిన జాగృతి స్వచ్ఛంద సంస్థ గురువారం ఘనంగా సన్మానించింది. శ్రావ్య బుధవారం విడుదలైన 10వ తరగతి పరీక్షల్లో 600కు గాను 597 మార్కులు సాధించిన రాష్ట్రంలో 4వ ర్యాంకు,జిల్లాలో మొదటి ర్యాంకు సాధించింది. ఈ మేరకు జాగృతి సేవా సంస్థ అధ్యక్షులు రాంబుడ్డి గణపతి ఆధ్వర్యంలో విద్యార్థిని శ్రావ్యను సత్కరించి అభినందించారు. కొర్లాం పంచాయతీ గొనకపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శ్రావ్య తండ్రి సూర్యనారాయణ ఉపాధ్యాయునిగా పని చేస్తున్నారు. శ్రావ్యను స్ఫూర్తిగా తీసుకుని మిగతా విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంబుడి రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, సచివాలయ సిబ్బంది రాంబుడ్డి ఉమామహేశ్వరరావు, సంగారు ఢిల్లేశ్వరరావు, పెద్దింటి జోగారావు తదితరులు పాల్గొన్నారు

మన్మధరావుకు ఉత్తమ ఉద్యోగి అవార్డు

విశాలాంధ్ర-సోంపేట: పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా పలాస మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న కొర్ల మన్మధరావును ఉత్తమ ఉద్యోగిగా గుర్తించి గురువారం జిల్లా పరిషత్ కార్యాలయంలో అవార్డు అందజేశారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు మన్మధరావును అభినందించారు.

పది విద్యార్థులకు ప్రతిభా ప్రోత్సాహక పరీక్ష

విశాలాంధ్ర-సోంపేట: ఉత్తమ ప్రతిభ సాధించిన విద్యార్థులకు ఆర్థిక తోడ్పాటునిచ్చి ఆదుకోవాలన్న ఉద్దేశంతో ఇసకలపాలెం గ్రామానికి చెందిన ఎస్-ఎస్‌వి వైఎస్ రామారావు ప్రతిభా స్కాలర్‌షిప్ పరీక్ష ఈ నెల 27న ఆదివారం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ పరీక్షలో మొదటి రెండు ర్యాంకులు వచ్చిన విద్యార్థులకు 20వేల రూపాయలు స్కాలర్ షిప్ అందజేయనున్నట్లు తెలిపారు. సోంపేట మండలం విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 7995497677, 6302758775, 7993465081 మొబైల్ నెంబర్లుకు సంప్రదించాలని కోరారు.

అంబేద్కర్ విజ్ఞాన్ భవన్‌కు స్థలం అప్పగింత

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట కేంద్రంగా జైభీమ్‌సేన ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో సేవలందిస్తున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విజ్ఞాన్ భవన్ నిర్మాణానికి స్థలాన్ని మంజూరు చేస్తూ సంబంధిత పత్రాలను ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ చేతుల మీదుగా గురువారం జైభీమ్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు నగిరి మోహనరావుకు అందజేశారు. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వెనుక భాగంలో గ్రామపంచాయతీకి చెందిన మూడు సెంట్ల స్థలాన్ని కేటాయించారు. ఈ మేరకు ఇందుకు సహకరించిన డాక్టర్ బెందాళం అశోక్‌కు, పంచాయతీ ఈఓ శాంతకుమారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నిట్ట ఈశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దొప్ప వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

పహల్గావ్ మృతులకు సోంపేటలో ఘన నివాళి

విశాలాంధ్ర-సోంపేట: జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో పహల్గావ్‌లో ఇటీవల ముష్కరుల దాడిలో మృతి చెందిన మృతులకు సోంపేట పట్టణంలో గురువారం సాయంత్రం అన్ని వర్గాలు కలిసి ఘనంగా నివాళులు అర్పించారు. పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేట్ వైద్యులు, వియ్ ఫర్ యు స్వచ్ఛంద సంస్థ, తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు, యువజన సంఘాలు,విద్యార్థులు వివిధ సామాజిక వర్గాల నేతలు ఇలా ఎంతోమంది భారీ సంఖ్యలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించి మృతులకు నివాళులు అర్పించారు. పహల్గావ్ దాడులను తీవ్రంగా ఖండించారు. పాకిస్తాన్ చేపడుతున్న కుట్రల్లో భాగంగా ఏదో ఒక సందర్భంలో భారతదేశంలో నరమేధం సృష్టిస్తున్న ఉగ్రవాదులను కేంద్ర ప్రభుత్వం వెంటనే తుదముట్టించాలని డిమాండ్ చేశారు. ఇటువంటి పిరికిపంద చర్యలను ఈ దేశం సహించదని పేర్కొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి గాంధీ మండపం వరకు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు.బారువలోఈ మండలం బారువ పంచాయతీలో ఉద్యోగులు, వ్యాపారులు, యువజన సంఘాలు,సామాజిక సంఘాల నాయకులు గురువారంసాయంత్రం పహల్గావ్ దాడులకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. హిందువులను వెంటాడి అతి కిరాతకంగా హత్య చేసిన ముష్కరులపై కేంద్ర ప్రభుత్వం వెంటనేచర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

విద్యా ప్రగతికి రథసారథులు ఉపాధ్యాయులు

- ఆమదాలవలసనియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్

విశాలాంధ్ర-పొందూరు: బడి ఈడు పిల్లల నుండి అక్షర చైతన్యాన్ని కల్పించేంతవరకు విద్యా ప్రగతికి రథసారదుడు ఉపాధ్యాయులని ఆముదాలవలస నియోజకవర్గ ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన నెంబర్ వన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోరుకొండ విజయ్ కుమార్ పదవి విరమణ సందర్భంగా పాల్గొని పై విధంగా అన్నారు. పాఠశాల విద్యాభివృద్ధికి విజయ్ కుమార్ మాస్టర్ చేసిన కృషి అమోఘం అన్నారు. ఓ మంచి కమిట్మెంట్ గల ఉపాధ్యాయుడు రిటైర్మెంట్ కావటం బాధాకరం అయినప్పటికీ ప్రక్రియ తప్పదని ఆయన అన్నారు. విజయ్ కుమార్ సేవలను నిరంతరం పాఠశాల విద్యాభివృద్ధికి ఎంతో అవసరమన్నారు. ఆధ్యాత్మిక, సేవా భావంతో ప్రజలు మన్ననలను పొందుతున్న విజయ్ కుమార్ ప్రజలు ఆశించిన ఆశయ సాధన కోసం రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని కోరారు. ఏపీటీఎఫ్ సి%శీ%గిరాజు రామకృష్ణ జిల్లా ఉపాధ్యాయ నేతలు పట్టణ ఉపాధ్యాయులు, వ్యాపారవేత్తలు, యంగ్ స్టార్స్ యూత్ క్లబ్ ప్రతినిధులు సమక్షంలో విజయ్ కుమార్ మాస్టర్ కి వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో ఘనంగా సన్మానించారు.

కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంతో పెరగనున్న కుటుంబ ఆదాయం : ఎంపీపీ చిన్నాల

విశాలాంధ్ర-జలుమూరు: ప్రభుత్వం బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారి సహకారంతో సారవకోట మండలం గొర్రెబంద గ్రామంలో ఏర్పాటుచేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు గురువారం ప్రారంభించారు. మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి మహిళ స్వయం శక్తితో తమ కుటుంబాన్ని పోషించుకోవచ్చని వేడినీళ్లకు చల్లనీలు తోడుగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ మెట్ట చంద్రశేఖర రావు, మండల అభివృద్ధి అధికారి మురళి మహన్ కుమార్, వాడ్రాయి, కొమ్ము సరియాపల్లి, పెద్దలంబ సర్పంచులు పోలాకి చినబాబు గుంటి లక్ష్మణరావు, యిసై షణ్ముఖరావు, టిడిపి నేతలు జనార్ధన్, సోమలాపూర్ మురళీధర్, ఎట్ రాజుల వెంకటరమణ పరువుల నేతలు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

పంచాయితీలతో ప్రగతి

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మూడంచెల పంచాయితీరాజ్ వ్యవస్థలో తొలిస్థాయి స్థానిక స్వపరిపాలనా సంస్థలు గ్రామ పంచాయితీలని, వాటి అభివృద్ధి ద్వారా దేశ ప్రగతి సాధ్యమని ఎమ్పీపి బోర పుష్ప అన్నారు. గురువారం జాతీయ పంచాయితీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎమ్పీడిఓ రామారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న కొత్త పనులను కె.శాసనం సర్పంచ్ త్రినాధ్ తదితరులతో కలిసి ప్రారంభించారు. ఉపాధి వనులను సద్వినియోగం చేసుకోవాలని కూలీలను కోరారు. ఎమ్పీడిఓ కార్యాలయం వద్ద నుండి పంచాయితీల పాలన పట్ల ప్రజలకు అవగాహన కల్పించే ర్యాలీని చేపట్టిన సందర్భంగా ఆమె మాట్లాడుతు పంచాయితీల పాలనలో మహిళలకు తగిన స్థానం కల్పించడం జరిగిందని, తద్వారా మహిళా శక్తిని పరిపాలనలో క్షేత్రస్థాయి నుండి వినియోగించడం జరుగుతుందని, మహిళా సర్పంచ్‌లు ధైర్యంగా తమ బాధ్యతలు తామే స్వయంగా నిర్వర్తించడం ప్రధానమని అన్నారు. ప్రభుత్వం ప్రజల అభిప్రాయాల్ని వినడమే కాకుండా తదనుగుణంగా నిర్ణయాలు కూడా తీసుకుంటుందని, గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రహదారులు ఏర్పాటు, విద్యుత్, విద్య-ఆరోగ్య-సామాజిక కార్యక్రమాలు, పచ్చదనం, మౌలిక సదుపాయాల కల్పన, గ్రామ సభల నిర్వహణ ద్వారా ప్రజా సమస్యల పరిష్కారంలో గ్రామ స్థాయి ప్రజా ప్రతినిధులు పూర్తి చొరవ చూపి గ్రామాలతో పాటు పంచాయితీల వ్యవస్థ బలోపేతానికి తగిన కృషి చేయాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటిసి ఉప్పాడ నారాయణమ్మ, మాజీ ఎమ్పీపి కారంగి మోహనరావు, మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కత్యాచార్యుల పేట లో గ్రామసభ

విశాలాంధ్ర- ఆమదాల వలస: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్క రించుకొని కత్యాచార్యుల పేటలో గ్రామసభ స ర్పంచ్ ఎన్ని రామచంద్రరావు అధ్యక్షతన నిర్వ హించారు. ఈ సందర్భంగా సచివాలయం సిబ్బం ది గ్రామానికి అవసరమైన పనులను ప్రతిపాద నలు చేశారు. ప్రధానంగా కాలువలతో కూడిన సిమెంట్ రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం సు ముకత వ్యక్తం చేసిన తరుణంలో సచివాలయ సిబ్బంది ఆ దిశగా ప్రతిపాదనలు చేశారు. రహ దారులు కనీసం 12 అడుగులు వెడల్పు ఉండా లని ఆ దిశగా ఆస్తులు ఆమోదం తెలుపుతూ తీర్మానం చేయాలని ప్రతిపాదించారు. గ్రామ అభి వృద్ధికి గ్రామసభలు ఉపకరిస్తాయని వివరించా రు. గ్రామీణ ప్రాంతాల్లో 243 (బి) ప్రకరణ కింద ఏర్పాటైన స్థానిక స్వపరిపాలన దిశగా అడుగులు వేయాలని అందుకు గ్రామస్తులంతా సహకరించా లని సర్పంచ్ రామచంద్రరావు కోరారు. ఈ గ్రామ సభలో గ్రామానికి అవసరమైన పనులను ప్రతి పాదించేందుకు చర్యలు తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో సభ్యులు సచివాలయ సిబ్బంది గ్రామ స్తులు పాల్గొన్నారు.

నవతల ఘాట్ పై అటవీ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులు

విశాలాంధ్ర-జలుమూరు: సారవకోట మండలం నవతల ఘాటిపై పాతపట్నం అటవీ శాఖ అధికారులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. ఎటువైపు నుండేనా అడవి జంతువులు ఘాట్ రోడ్డుపై కనిపిస్తే అప్రమత్తంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలియజేయాలని అందులో తెలియజేశారు. పరిసర ప్రాంతమంతా సామాజిక శాఖ ఉన్నందున పులులు, ఏనుగులు ఇతర జంతువులు సంచరిస్తుంటాయని కనుక వాహనదారులకు, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు తెలియజేసినట్లు పాతపట్నం రేంజర్ తెలియజేశారు.

ఉగ్రదాడి హేయమైన చర్య....

విశాలాంధ్ర-పలాస: జమ్ము కాశ్మీర్ పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి హేయ మైన చర్య అని, ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో రూపుమాపాలని పలువురు వక్తలు అన్నారు. ఉగ్రదాడికి నిరసనగా గురువారం పలాస కాశీబుగ్గ జంట పట్టణాలలో గ్రీన్ ఆర్మీ ఆద్వర్యంలో వివిధ రాజకీయ పార్టీలు, పలు ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు అద్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాశీబుగ్గ గాంధీ విగ్రహం నుంచి ప్రారంభమైన కొవ్వొత్తుల ర్యాలీ శ్రీనివాసలాడ్జీ జంక్షన్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్, బిజెపి నాయకులు చిన్ని, మామిడి ప్రసాద్, ధర్మారావు, తెప్పల అజయ్ కుమార్, మద్దిల రామారావు, లోకనాథం, ప్రశాంత్ సాయి, మోహన్ రావు, దిలీప్, పవనపుత్ర ఫల్గుణ రావు, చిన్న చారి, సొర్ర తిరుపతి, ప్రతాప్ పాల్గొన్నారు.

రాష్ట్ర పాలిసెట్ 2025 హాల్ టికెట్లు విడుదల

విశాలాంధ్ర- ఆమ దాలవలస : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక విద్య మరియు శిక్షణ బోర్డ్ పాలిసెట్ 20 25 పరీక్ష ఏప్రిల్ 30 బుధవారం ఎంట్రన్స్ టెస్ట్ నిర్వహించబడును పరీక్షకు హాజర వుతున్న అభ్యర్థులు వారి హాల్ టికెట్ల ను అధికా రిక వెబ్సైట్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చని ఆము దాల వలస పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సి పల్ డాక్టర్ ఏ గోపి ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్లు కేవలం ఆన్లైన్ మోడ్ లోనే ఉంటా యి. అవి పోస్ట్ ద్వారా కానీ ఇతర ఆఫ్ లైన్ పద్ధ తుల ద్వారా గాని పంపబడవు అభ్యర్థులు ఈ విషయాన్ని గమ నించవలెను. విద్యార్థులు వారి హాల్ టికెట్స్ ముందుగానే డౌన్లోడ్ చేసుకుని పరీ క్షలకు హాజరు అవ్వాలని కోరారు. మరింత సమా చారం కోసం ప్రభుత్వ పాలిసెట్ వెబ్సైట్ను కానీ, దగ్గరలో ఉన్న పాలిటెక్నిక్ కళాశాలనే గాని సంప్ర దించాలని వివరించారు.

అండమాన్ శ్రీ విజయపురం మున్సిపల్ చైర్మన్ గా హమీద్

విశాలాంధ్ర-పలాస: అండ మాన్ శ్రీ విజయపురం (పోర్ట్ బ్లెయిర్) మున్సిపాలిటి చైర్మన్ గా సాహుల్ హమీద్ రెండవసారి ఎన్నికయ్యారు. పోర్ట్ బ్లెయర్ మున్సిపాలిటీ ఒకటవ వార్డు టిడిపి కౌన్సిలర్ సాహుల్ హమీద్ పోటీ చేసి గెలుపొంది చైర్మన్ గా ఎన్నిక కావడం పట్ల తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు మరియు అండమాన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి కే. మాధవనాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికలలో 24 మంది కౌన్సిలర్లు గా విజయం సాధిస్తే అందులో ఎన్డీఏ కూటమి అభ్యర్థులు 15 మంది గెలవగా యూపీఏ కు చెందిన 9 మంది కౌన్సిలర్ లుగా గెలుపొందారు. 6 వార్డుల కౌన్సిలర్ల అభ్యర్థులు అధిక్యంతో మున్సిపాలిటీ ని అండమాన్ తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. టిడిపి విజయానికి అండమాన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్. మాణిక్యారావ్ యాదవ్ , పోర్ట్ బ్లెయిర్ మున్సిపాలిటీ మాజీ చైర్ ఉమెన్ శెల్వి , ఉపాధ్యక్షులు సిహెచ్ బాబ్జి, కుమార్, కార్యదర్శి బొడ్డు కాంతారావు, సభ్యులు పోతనపల్లి కూర్మారావు, పోతనపల్లి దుష్యంత్ సత్యలు ఎస్. సాహుల్ హమీద్ విజయానికి సహకరించారు. ఘనవిజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అండమాన్ శాఖకు పలాస ఎమ్మెల్యే శిరీష అభినందనలు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

- గ్రామ సభ వేదిక నిర్వహణ పరిశీలన

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఈ నెల 26న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం బుడగట్లపాలెంలో ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి హెలిపాడ్ ఏర్పాటు, గ్రామ సభ వేదిక నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ విధుల అమలుపై ఎస్పీ కె వి మహేశ్వర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్‌అహ్మద్ ఖాన్, ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ సి. యస్వంత్ కుమార్ రెడ్డితో కలసి సమీక్ష నిర్వహించారు. అధికారులతో సమీక్షించడంతో పాటు పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరగాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఇప్పటికే తుదిదశకు చేరుకున్నట్లు వెల్లడించారు. చేపల వేట నిషేధ సమయంలో మత్స్యకారులకు రూ.20 వేలు భృతి ప్రతి ఏడాది ఏప్రిల్ 15 నుంచి జూన్ 16 వరకు అమలులో ఉండే సముద్ర వేట నిషేధం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు భరోసా అందించనుంది. గతంలో ఇచ్చిన రూ.10వేల మత్స్యకార భృతిని ఈసారి రెట్టింపు చేస్తూ రూ.20 వేలు చొప్పున మంజూరు చేయనుంది. ఈ నెల 26న లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేయనున్నారు. ఈ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించనుండగా, ఆయన బుడగట్లపాలెం గ్రామంలో గ్రామసభ నిర్వహించి మత్స్యకారులతో ముఖాముఖీ చర్చించనున్నారు. సముద్రతీర ప్రాంతమైన జీరుపాలెం, కొవ్వాడ తదితర గ్రామాల మత్స్యకారుల సమస్యలపై స్పందించనున్నారు. జిల్లా యంత్రాంగం రంగంలోకి ఈ పర్యటనకు సంబంధించి శ్రీకాకుళం, టెక్కలి,పలాస ఆర్డీవోలు సాయిప్రత్యూష, కృష్ణమూర్తి, వెంకటేష్ లు పరిశీలనలో పాల్గొన్నారు.

కొత్తూరు రచయితల వేదిక ఆవిర్భావం

విశాలాంధ్ర-కొత్తూరు: కావ్యం విశ్వ శ్రేయం అని, సాహిత్య మనేది ప్రపంచ శ్రేయస్సును కోరుకునేదని, కొత్తూరు రచయితల వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రముఖ సాహితీవేత్త, జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కుదమ తిరుమలరావు అన్నారు. మండల కేంద్రంలో గల సత్యసాయి మందిరం ఆవరణలో కొత్తూరు రచయితల వేదికను స్థాపించి ఆయన ప్రారంభించారు. ఈ కొరవే ఆవిర్భావ సమావేశానికి అధ్యక్షత వహించిన తిరుమలరావు మాట్లాడుతూ సమాజానికి సందేశం సంకేతం ఈ కవిత్వమని అన్నారు. ప్రజలను చైతన్యపరిచే ఒక శక్తివంతమైన ప్రేరణం ఈ కవనమని, సామాజిక స్పృహ కలిగించే ఒక మాధ్యమం ఈ రచనలని అన్నారు. తొలుత కుదమ తిరుమలరావు నారికేళం సమర్పించి ఆవిర్భావ పూజచేసి ప్రారంభించగా, వేదమంత్ర పఠన శ్లోకాలను మావుదూరి మురళీకృష్ణ పఠించారు. అమ్మల కామేశ్వరి జ్యోతి ప్రజ్వలన గావించగా, భరతమాత చిత్ర పటానికి కలమట శ్రీరాములు పూలమాలను వేసి నేటి కార్యక్రమాలను ప్రారంభించారు. కొరవే లోగో ను కుదమ తిరుమలరావు రూపొందించగా, ఆ లోగో ను డా.యెన్ను అప్పలనాయుడు ఆవిష్కరించారు. విశ్వ శాంతి, సామాజిక బాధ్యత, భాషాపోషణలనేవి కొరవే లోగో పరమార్ధమని, వీటికోసం చిత్తశుద్ధితో కొరవే కృషి చేస్తుందనేది లోగో చిత్ర భావమని వివరించారు. తదుపరి హాజరైన కవులతో కవి సమ్మేళనం నిర్వహించడమైనది. కుదమ తిరుమలరావు సంక్షేమం, మావుదూరి మురళీకృష్ణ కాలమానేర్చుకో, డా.యెన్ను అప్పలనాయుడు మనభాషకు వన్నె కూర్చు, పల్ల నారాయణరావు విహంగాల గమన తీరు, పెదకోట ధనుంజయరావు చెట్లు ప్రగతికి మెట్లు, బూరాడ గణేష్ మతం సమ్మతం, కలమట శ్రీరాములు తెలుగు నేల, అమ్మల కామేశ్వరి నా తెలుగు, గడసాపు ఉషారాణి కొత్తూరు రచయితల వేదిక అనే అంశాలపై కవితలను వినిపించారు. కవులందరినీ అభినందిస్తూ శాలువాలతో ఘనసన్మానాలు జరిగాయి. అనంతరం తదుపరి కార్యాచరణ ప్రణాళికలకు భ్యలంతా వ్యూహరచన గావించారు.

నూర్పిడి యంత్రాలు తనిఖీ చేసిన కమీషనరేట్ అధికారులు



విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ కమీషనరేట్ అధికారులు గురువారం వరి నూర్పిడి యంత్రాలను తనిఖీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సబ్సిడీ క్రింద మండలంలోని లుకులాం గ్రామానికి చెందిన రైతుకు అందచేశారు. ఈ యంత్రంతో వ్యవసాయ పనులైన వరిని నూర్పిడి చేస్తున్నదీ, లేనిది పరిశీలించారు. అలాగే మండలంలోని పెద్ద బొరిగివలస రైతు సేవా కేంద్రంలో ఎస్.పి.ఎస్.ఎస్ యాప్‌ను మండల వ్యవసాయ అధికారి, కె.సునీత ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా రైతులు తమ పొలాల్లో పండించే పంటలు తెగుళ్ళకు గురైతే, వాటిని ఈ యాప్‌లో పొందుపరిస్తే, వాటిని వ్యవసాయ శాస్త్రవేత్తలు పరిశీలించి, రైతుకు నేరుగా సలహాలు, సూచనలు చేస్తారన్నారు. ఈ యాప్‌ను ప్రతీ ఒక్క రైతు తన సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమీషనరేట్ ఏ.డి.ఏ, మధు లేటి, ఏఓ,సురేష్, రైతులు పాల్గొన్నారు.

మా సమస్యలపై స్పందించండి సీఎం సార్...!

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా ఇంకా సమస్యలతోనే సహవాసం చేస్తున్నాం. జాతీయ రహదారికి ఆనుకొని జిల్లాకు ముఖద్వారంగా ఉన్న ఎచ్చెర్ల అసెంబ్లీ నియోజకవర్గం ఇందుకు అతీతం కాదు. ఈ నియోజకవర్గం విద్యా, పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్నట్టు చెప్పుకుంటున్నప్పటికీ సమస్యలు కోకొల్లలు. సుదూర తీర ప్రాంతం ఈ జిల్లాలో ఉన్నా చేపల వేటకు సరైన సౌకర్యాలు లేకపోవడంతో ఈ ప్రాంత మత్స్యకారులు గుజరాత్, కర్ణాటక తదితర ప్రాంతాలకు వలసపోతున్నారు. ఎచ్చెర్ల మండలం బుడగట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి 2023 ఏప్రిల్ లో అప్పటి సీఎం జగన్ వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసినా నేటికీ అతీగతీ లేకుండా పోయింది. ఇటీవల కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని 5 హార్బర్ల నిర్మాణ వ్యయం తగ్గించాలని ప్రతిపాదించింది. ఇందులో బుడగట్లపాలెం కూడా ఉంది. నారాయణపురం ఆధునీకరణ పనులు 2014-19 తెదేపా ప్రభుత్వం హయాంలో జైకా నిధులతో చేపట్టారు. ఆ తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ఆ పనులు 30 శాతానికి మించి జరగలేదు. లావేరు మండలం బుడుమూరు నారాయణసాగరం రిజర్వాయర్ గా మారుస్తామన్న ప్రతిపాదనలో కదలికే లేదు. ఎస్ఎంపురం పెద్ద చెరువుకు మద్దువలస మిగులు జలాలు మళ్లింపు పనుల్లో మలుపే లేదు. లావేరు, రణస్థలం మండలాలకు తేటపల్లి జలాశయం ద్వారా అరకొరగా సాగునీటి సరఫరాతో అన్నదాతల ఆశయం నెరవేరడంలేదు. నాగావళి తీరగ్రామాలైన తమ్మినాయుడుపేట, తోటపాలెం, పొన్నాడ, బొంతలకోడూరు గ్రామాల పంట పొలాలు ప్రతీ ఏటా భారీ వర్షాలకు, వరదలకు నదీ గర్భంలో కలుస్తుండడంతో గ్రోయన్స్ నిర్మించాలని రైతులు గోల చేస్తున్నా పట్టించుకునేవారే లేరు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో రెగ్యులర్ ఇటు అధ్యాపకులు లేక, అటు చాలీచాలని నిధులతో సతమతమవుతోంది. కేవలం ఆరుగురు రెగ్యులర్ బోధకులే వర్సిటీలో ఉన్నారు. జిల్లాకే ప్రతిష్ఠాత్మకమైన ట్రిపుల్ ఐటీలో అధ్యాపకులు, వసతి సమస్యతో కొట్టిమిట్టాడుతోంది. ఇక్కడ ట్రిపుల్ ఐటీ ఏర్పాటై 8 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ ఇంజనీరింగ్ తృతీయ, ఆఖరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు నూజివీడు క్యాంపస్ లోనే తరగతులు నిర్వహిస్తున్నారు. రణస్థలంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు ప్రతిపాదన కార్యరూపం దాల్చలేదు. ఈ నియోజకవర్గం పారిశ్రామిక కేంద్రంగా గుర్తింపు పొందినప్పటికీ స్థానికులకు కాలుష్యమే తప్ప పెద్దగా ఒరిగేదేమీ లేదు. పైలట్ ప్రాజెక్ట్ కింద తాగు నీటి సౌకర్యం కల్పిస్తామన్న పాలకులు

ప్రకటనలు బుట్టదాఖలయ్యాయి.

మత్స్యకార భరోసా పథకాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు ఈ నెల జిల్లాకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ సమస్యలపై స్పందిస్తారని ఈ ప్రాంత ప్రజలు గంపెడాశతో ఎదురుచూస్తున్నారు.